RNI-APTEL/2013/48347

# రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి

ఆధ్యాత్మిక న్యూస్ పేపర్



Editor :
S.NAGESWARAO
(Jeevan)

A.K.C.Colony, Church Road,
Malkapuram Police Station Backside,
Visakhapatnam, Andhra Pradesh, INDIA.
E-mail : rcf2011mnm@gmail.com. | ✆ : +91-9396235152.

Published from : VISAKHAPATNAM | సంపుటి : 12 | సంచిక : 7 | ఎడిటర్ : ఎస్.నాగేశ్వరరావు (జీవన్) | 2022 జులై | పేజీలు : 4 | వెల : అమూల్యం.



## చిన్న పౌలా!

బిషప్. డా॥ ఎర్నెస్ట్ పాల్ కొమానపల్లి గారు

6 వ భాగం

మిగతా భాగం 3 వ పేజిలో...

## బేతేల్ చర్చ్ 13వ వార్షికోత్సవము మరియు ఎడిటర్ గారి జన్మదినము & ఆత్మీయ జన్మదినము సందర్భముగా జూలై 2వ తేదీన నిర్వహించిన కార్యక్రమాలు.

- ఫుట్‌పాత్ పరిచర్య.
- ఆధార్ సెంటర్ ప్రారంభం.
- అనాధ పిల్లలకు బహుమతులు అందజేత.
- సాయంకాల నైవేద్యము అను ఆధ్యాత్మిక కార్యక్రమము ప్రారంభం.





**ఫుట్‌పాత్ పరిచర్య :** సుమారు 100 మందికి పైగా రోడ్లపై, ఫుట్‌పాత్‌పై, బస్ స్టాప్‌లలో, రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న అనాధులకు, దిక్కుమాలిన వారికి టిఫిన్ (ఇడ్లి)ని వాళ్ళ దగ్గరకు వెళ్ళి వారికి అందించి క్రీస్తు సువార్తను క్రియా రూపములో తెలియజేసి క్రీస్తు ప్రేమను పంచారు ఎడిటర్ గారు మరియు వారి ఆత్మీయ బిడ్డలు.

**ఫుట్‌పాత్ పరిచర్యలో పట్టుబడ్డ పెద్దాయన :** టిఫిన్ పంచుతూ సువార్త చెప్పుచున్న వేళ ఒక పెద్దాయన ఫుట్‌పాత్‌పై కనిపించగా ఆయనకు అందరికి వలె టిఫిన్ ఇచ్చి ఆయన వివరాలను అడిగి తెలుసుకొని మీరు రావాలనుకుంటే మీలాంటి వారి కోసం "అమ్మ వృద్ధుల ఆశ్రమం" ఉంది అని చెప్పి వచ్చేసారు. తరువాత రోజు ఉదయాన్నే **అమ్మ వృద్ధుల ఆశ్రమము** యొద్ద ప్రత్యక్షమయ్యారు. ఆయనను బట్టి దేవునిని మహిమపరచి ఆయనకు పాస్టర్ జీవన్ గారు షెవింగ్ చేసి, కటింగ్ చేయించి, స్నానం చేయించి ఎడిటర్ గారి దుస్తులు ధరింపజేసి ఆయనలో నున్న నిరాశ నిస్పృహాలలో నుంచి బయటకు వచ్చే మాటలు చెప్పి, ఇక నువ్వు అనాధవు కావు మేము ఉండగా అనే భరోసా కల్పించడమైనది. దానితో ఆయన చాలా సంతోషించి కృతజ్ఞతతో దేవునిని స్తుతించి తప్పిపోయిన కుమారుని చేర్చుకొన్నట్లు నన్ను చేర్చుకొన్నందులకు కృతజ్ఞుడను అని తెల్పి ఆనందించారు. సమస్త మహిమా, ఘనత ప్రభావములు దేవునికే కల్గును గాక!. - మిగతా భాగం 2వ పేజి లో....

## గాజువాక లో మొట్టమొదటి సువార్తికుడు, సేవకుడు



రెవ. డా॥ ఇల్లూరి

## ఇమ్మానుయేల్ జాకబ్ రాజు గారు

మా తండ్రిగారైన రెవ. డా॥ ఇల్లూరి ఇమ్మానుయేలు జాకబ్ రాజు గారు 1955 జనవరి 17న కీ॥శే॥ పాస్టర్ ఐ. జాకబ్ డేవిడ్, విజయమ్మ గార్లకు జన్మించిన రెండవ సంతానము. వీరు పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లులో గొప్ప దైవసేవకులు, పట్టుదల కలిగిన ప్రార్థనాపరులు, విశ్వాసవీరులు, ఆత్మలపట్ల భారము కలిగినవారు. వీరు ఇండియన్ ఆర్మీలో పనిచేసి దేవుని పిలుపును బట్టి సమస్తాన్ని విడిచిపెట్టి ప్రభువు సేవకు సమర్పించుకొనిరి.

మా తండ్రిగారు మంచి ఆత్మీయమైన కుటుంబములో పుట్టి పెరిగిన దైవ సేవకులు పల్లికొండ యేసుదాసు, వజ్రమ్మ దంపతుల కుమార్తె పద్మరాగం గారిని వివాహం చేసుకున్నారు. దేవుడు వీరిని ప్రేమించి (ముగ్గురు కుమారులు, ఒక కుమార్తెను అనుగ్రహించెను.

దేవుని దర్శనాన్ని బట్టి 1977లో విశాఖపట్నం, పాత గాజువాక అను ప్రాంతమునకు, దేవుని చేత పంపబడిన **మొట్టమొదటి సేవకులు**, దేవుని మీద ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటూ, సంఘస్థాపన చేస్తూ వందలాది మందిని ప్రభువు యొద్దకు నడిపిస్తూ , ప్రార్థిస్తూ వారి జీవితాలలో వెలుగును నింపిరి. విశ్వాసము ద్వారా పాతగాజువాక, చిట్టినాయుడు కాలనీలో కొండపైన దేవుని దర్శనాన్ని బట్టి **లివింగ్ చర్చ్** స్థాపించారు. ఎన్నో మహాసభలు, సేవకులు సదస్సు లు నిర్వహించారు, విదేశీ ప్రయాణాలు (సింగపూర్, దుబాయి, యెరూషలేము మరియు శ్రీలంక) వంటి అనేక ప్రాంతాలలో దేవుని వాక్యాన్ని బోధించి, రోగుల కొరకు ప్రార్థించి, కొంతమందిని దేవుని సేవ కొరకు సిద్ధపరచి అభిషేకించిరి.

ధనము లేనప్పటికీ ప్రతీ దినము దేవునిపై ఆధారపడుతూ, దేవుని యొద్దనుండి సహాయము పొందుకుంటూ, దేవుడు ఇచ్చిన సహాయముతో పేదలకు, దిక్కులేని వారికి, విధవరాండ్రకు, అనాథ పిల్లలకు, అవసరతలో ఉన్నవారికి సహాయము అందించేవారు. తన జీవితంలో నిస్వార్థమైనటువంటి సేవ నిరంతరము, దేవుని కొరకు ప్రయాసపడాలనే తపన. దేవుని కొరకు ఏదో సాధించాలి అన్న ఆశయం **"నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభమే"** అన్నట్టుగా తన జీవిత చివరి శ్వాస వరకు దేవుని కొరకే నమ్మకంగా జీవించి దేవుని పిలుపు నందుకొని 2021, జూలై 23వ తారీఖున ప్రభువు సన్నిధికి చేరిరి. వారు మనమధ్యన భౌతికంగా లేనప్పటికి వారి యొక్క విశ్వాసం, క్రియలు మనతో మాట్లాడుతూనే ఉన్నాయి.

### ఇల్లూరి ఇమ్మానుయేలు జాకబ్ రాజు గారి యొక్క సంతానము

**పెద్దకుమారుడు :**
రెవ. ఐ. డేవిడ్ విజయ్ కుమార్. M.Div.
భార్య : ఐ. భావన MBA., M.Th.
కుమార్తె : ఐ. ఫ్రీడా జెస్సిక,
కుమారుడు : ఐ. ఇమ్మానుయేల్ జోయల్.

**రెండవ కుమారుడు :** ఐ. జాకబ్ డేవిడ్ M.A.

**మూడవ కుమారుడు :**
రెవ. ఐ. జ్యోతి డేవిడ్ రాజు M.:A., B.D.,
భార్య : ఐ. మేరి షైనీ M.Tech.
కుమార్తె : ఐ. జెబిష వెలుగు ఇమ్మానుయేల్.

**కుమార్తె :**
కె. మెర్సి గ్లోరి రాణి. M.Pharm.
భర్త : కె. జేమ్స్ B.Tech..
కుమార్తె : కె. స్టెల్లా ఇమ్మానుయేల్.

## ప్రార్థనలు కోరిన ఆడారి ఆనంద్ గారు

" రాజుల కొరకును, అధికారుల కొరకును, విజ్ఞాపనములను, ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను."
- 1 తిమోతికి 2:2

పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్తగా నూతనముగా నియమితులైన ఆడారి. **ఆనంద్** గారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో మల్కాపురం - ఎ.కె. & ఎ.ఎస్.సి కాలనిలో గల బేతేల్ చర్చ్ మరియు జె.సి.హోమ్ కు విచ్చేశారు.

నూతనముగా నియమితులైన సందర్భముగా **ఆడారి. ఆనంద్** గారిని, 40 వ వార్డు కార్పొరేటర్ గుండపు. **నాగేశ్వరరావు** గారిని పాస్టర్. **జీవన్** గారు జె.సి.హోమ్ లో పిల్లలు మరియు బేతేల్ సంఘ సభ్యులు పుష్ప గుచ్ఛము మరియు సాలువాతో సత్కరించారు.

**ఆనంద్** గారు మీ ప్రార్థనలు, ప్రోత్సాహం కావాలని కోరడమైనది. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచడమైనది.





పాస్టర్. **జీవన్** గారు
బేతేల్ సంఘకాపరి, రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి ఎడిటర్

ఆడారి. **ఆనంద్** గారు
నూతనముగా నియమితులైన పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త

గుండపు. **నాగేశ్వరరావు** గారు
40వ వార్డు కార్పొరేటర్

ఈ కార్యక్రమముతోను 40వ వార్డు కార్పొరేటర్ గుండపు. **నాగేశ్వరరావు** గారు బాధ్యతగా గడప గడపకు తీసుకువెళ్ళి ప్రజల సమస్యలను వివరించి చెప్పారు.

ఈ కార్యక్రమములో స్థానిక వైయస్ఆర్‌సిపి నాయకులు తాతాబాబు గారు, రాజా గారు తదితరులు పాల్గొన్నారు.

**మనము నెమ్మదిగాను, సుఖముగాను బ్రతుకు నిమిత్తము ప్రార్థించండి.**

# ఎడిటోరియల్ EDITORIAL

## ప్రజలలో పెరుగుతున్న భయం FEAR

**రియల్ క్రిస్టియన్ ఫ్యామిలి** పాఠకులకు, ప్రకటనదారులకు వందనములతో వ్రాయునది ఏమనగా, బాగున్నారా? మీరంతా క్షేమముగా ఉన్నారన్నదే మా విశ్వాసపు ప్రార్థన.

**రోజు రోజుకి ప్రజలలో భయము :** భయము పెరిగిపోతుంది. ఎవరినితో మాట్లాడినా భయము పెరగడానికి గల కారణాలు నేటి పరిస్థితుల ప్రభావమేనని చెప్పుచున్నారు. ఆ పరిస్థితులు ఏమిటో అని అడిగితే ఒక ప్రక్క వ్యాధులు, మరోక ప్రక్క క్రొత్త క్రొత్త వైరస్‌లు, ఇంకో ప్రక్క తుఫానులు ఇలా రోజు రోజుకి రకరకాల పరిస్థితులు ప్రజలను భయానికి గురిచేసి భయాందోళనలోనికి తీసుకు పోతున్నాయి.

ఇంతలో కనబడి అంతలోనే మాయమై పోతున్న నిండుప్రాణాలు. కళ్ళముందే కనుమరుగై పోతున్న మనుష్యుల విలువైన జీవితాలు.

పాఠకా జాగ్రత్తగా ఈ క్రింది సంగతులు చదివి గ్రహిద్దాము.

"నీ కుడి ప్రక్క వేయి మంది పడినను, ఎడమ ప్రక్క పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకు రాదు" – కీర్తనలు 91:7

"భయపడకుము, నేను నీకు తోడైయున్నాను" – యెషయా 43:5.

"పర్వతములు తొలగిపోయినను, మెట్టలు తత్తరిల్లినను, నా కృప నిన్ను విడిచిపోదు" – యెషయా 54:10 అని వాక్యం సెలవిస్తుంది.

ఇలాంటి ఆదరణకరమైన, భయాన్ని తొలిగించే వాక్యాలు పరిశుద్ధ గ్రంథమందు యందలి మన కొరకు ఎన్నో వ్రాయించి యుంచారు మన తండ్రియైన దేవుడు. "భయపడకుడి" అనే మాటనైతే సుమారు 365 మార్లు వ్రాయించారు. నేడు మనము భయపడతామనే సంగతి ఆయనకు ముందే తెలుసు గనుక....

కావున ప్రియ పాఠకా భయమును వీడి ధైర్యము నొంది విశ్వాసముతో ముందుకు సాగిపో

"ధైర్యము వహించుడి, మీ కార్యము సఫలమగును" – 2 దిన॥ 15:7. ధైర్యముతో మానక, విడువక, ఎడబాయక, అనునిత్యము ప్రార్థిస్తూ, విశ్వాసమును విడువక, నిరీక్షణతో కూడిన ఆత్మీయ అడుగులు వేసుకుంటూ జీవితాన్ని సాగించు.

జీవముగల మన దేవుడు నీకు తోడైయుండి, – యోహాను 11:40. నీవు వెళ్ళు ప్రతి స్థలములోని వచ్చి, నీకు తోడైయుండి, నిన్ను బలపరుస్తూ, నీకు సహాయము చేస్తూ నిన్ను నిత్యము నడిపించి జయింపచేస్తారు. నమ్మట నీ వలననైతే నమ్ము, నీకు సమస్తము సాధ్యమే. – మార్కు 10:21

నమ్మితే నీవు దేవుని మహిమను చూసెదవు.

ఆమెన్.

జో1

ఎడిటర్










## బేతేల్ చర్చ్ 13వ వార్షికోత్సవము మరియు ఎడిటర్ గారి జన్మదినము & ఆత్మీయ జన్మదినము సందర్భముగా జూలై 2వ తేదీన నిర్వహించిన కార్యక్రమాలు.

– 1వ పేజి తరువాయి భాగం ....

**గమనిక :** ఏ దిక్కులేని, నిరాధారులైన వృద్ధులు ఉన్న యెడల **అమ్మ వృద్ధాశ్రమము** లో చేర్పించుటకు ఇప్పుడే సంప్రదించగలరు : 8885383338.

**ఆధార్ సెంటర్ ప్రారంభం :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు అందాలన్న ఆధార్ అనేది అందరికి అవసరం. అయితే చాలా మందికి ఆధార్‌లో మార్పు చేర్పులు సవరించుకొనుటకు బేతేల్ చర్చ్ నందు ఆధార్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ అవకాశమును స్థానికులు అనేకమంది సద్వినియోగపరచుకొని ఈ మంచి అవకాశమును కల్పించిన దేవునిని మహిమపరచి ఏర్పాటు చేసిన జీవన్ గార్కి కృతజ్ఞతలు తెల్పుకున్నారు.

**అనాధ పేద పిల్లలకు బహుమతులు :** "జీవన్ చారిటబల్ ట్రస్ట్ హోమ్" లో ఉన్న అనాధ పేద పిల్లలకు బాడీ సోప్స్, సోప్ బాక్సెస్, మగ్స్ తో పాటు నూతన వస్త్రాలను



అందించి వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని నింపారు.

ఆ రోజంతా స్పెషల్ ఫుడ్‌తో పిల్లలను సంతోషింపజేసారు. వాళ్ళతో సరదాగా గడిపి క్రీస్తు ప్రేమను క్రియారూపములో కనబరచి దేవునిని మహిమపరచారు.

**ప్రార్థించండి :** పైరీతిగా చుట్టు ప్రక్కల నున్న అనాధ ఆశ్రమములు మరియు వృద్ధుల ఆశ్రమములకు వెళ్ళి వారికి అవసరమైన ఆహారము మరియు బహుమతులను అందించాలని ఆశతో వున్నాము.

**సాయంకాల నైవేద్యము :**

నూతన కార్యక్రమము జీవన్న యూట్యూబ్ ఛానల్ ద్వారా ఇప్పటి వరకు "ప్రభోదయం"




వంటి పలు కార్యక్రమములను అందిస్తూ సాయంకాల నైవేద్యము అనే వినూత్న కార్యక్రమాన్ని 02/07/2022 వ తేదిన 2 గంటల 2 నిమిషాల 2 సెకన్లకు ప్రారంభించారు. ఈ కార్యక్రమము జీవన్న యూట్యూబ్ ఛానల్ లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గం॥ల నుండి 5 గం॥ల లోపు వినూతన రీతిలో మీ ముందుకు వస్తుంది.

కావునా ఈ కార్యక్రమము అందరికంటే ముందు మీకే అందాలంటే **JEEVANNA YOUTUBE CHANNEL** ని ఇంకా సబ్‌స్క్రైబ్ చేసుకోకపోతే ఇప్పుడే "**SUBSCRIBE**" చేసుకొని ప్రక్కనే ఉన్న "**BELL**" ఐకాన్ రెడ్ బటన్ నొక్కండి. అలాగే మీ తోటి వారికి కూడా షేర్ చేసి పరిచర్యాభివృద్ధికై సహాయకరించగలరని మనవి.




(గత సంచిక తరువాయి భాగం)

## అధ్యాయము - 4

"నేను వచ్చువరకు చదువుటయందును,
హెచ్చరించుటయందును,
బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము".
- 1 తిమోతి 4:13.


**ఉత్తమసేవా, ఉన్నతవిద్యా?:-** తల్లి మిరియాం, ఎర్నెస్ట్ కాలేజీలో చేరబోతున్నాడని విన్నప్పుడు ఆమెలో ఆత్మీయ రోషం పొంగింది. అవకాశం కొరకు ఎదురు చూచి కుమారుని గద్దించింది. 'చిన్నోడా! నీ జీవితం దేవుని సేవకు అంకితం చేయబడింది కదా! ఇప్పుడు ఈ రకమైన చదువుతో సేవ ఎలా చేద్దామనుకొంటున్నావు?" అని సూటిగా ప్రశ్నించింది. తండ్రికి చెప్పిన సాకులే చెప్పాడు. సమాజములో పేరు ప్రతిష్టలు ఎంత ప్రాముఖ్యమో, ఉన్నత విద్య, మంచి ఉద్యోగము ఎంత అవసరమో చెప్పాడు. మిరియాం ఓపికతో అంతా విన్నాక కుమారుని కళ్ళల్లోకి




చూస్తూ స్థిరంగా "బైబిల్ కాలేజీకి వెళ్ళి! అదే నీవు వెళ్ళవలసిన చోటు. దేవుని సేవ చేయుటయే మన కర్తవ్యం. దానికంటే వేరే ఉద్యోగం నీవు చేయుట దేవునికి ఇష్టమైన పని కాదు" అని గట్టిగా ఆజ్ఞాపించింది.

ఇక ఆమెతో వాదించి, ఒప్పించడానికి ధైర్యము చాలలేదు. ఎర్నెస్ట్ మనసు మార్చుకోవడానికి దాదాపు వారం దినాలు పట్టింది. ఆ దినాలన్నీ తల్లి ప్రార్థిస్తూనే ఉన్నది.

**దేవుని చిత్తమా, స్వచిత్తమా!:-** ఒక ప్రక్క తల్లి మాటలు చెవిలో గింగురు మంటున్నవి. ఇంకొకవైపు పైకి రావాలనే ఆశలు కలలు, పేదరికం అంటే భయం, స్నేహితుల ప్రోదల్బం కలవర పెడుతున్నాయి. ఒక వారమంతా ఆలోచనలతో సతమతమయ్యాడు. తల్లిదండ్రులు చేయుచున్న ప్రార్థనల ఫలితముగా మరలా దైవసేవకైన పిలుపు జ్ఞాపకము వచ్చింది. తనకు 13 సంవత్సరాల వయసులో పినతల్లులు కమలమ్మ, లువీనమ్మగార్లు చెప్పిన ప్రవచనపు నెరవేర్పు కొరకు తల్లి ప్రతి రోజు ప్రార్థించడం విన్నాడు. కలలో అక్క కమల చూపిన నరకము, బాధలను జ్ఞాపకం చేసికొన్నాడు. యేసుక్రీస్తు సువార్త ప్రకటిస్తానని చేసిన వాగ్దానం మదిలో మెదిలింది. బైబిల్ కాలేజికి వెళ్ళుట తప్ప గత్యంతరం లేదు. తల్లి మాటలు గుండెలో గుచ్చుకొన్నట్లైనవి. వెంటనే లేచి తల్లి కాళ్ళపై పడి తన అవిధేయతను క్షమించమని అడిగి బెంగుళూరు వెళ్ళాడు.




**బెంగుళూరు బైబిల్ కాలేజ్ వెళ్ళుట:-** బెంగుళూరులో అసెంబ్లీ ఆఫ్ గాడ్ వారు సదరన్ ఏషియా బైబిలు ఇన్స్టిట్యూట్ నడుపు చున్నారు. అక్కడికి వెళ్ళమని తల్లిదండ్రులు బలవంతపెట్టారు. ఎర్నెస్ట్ తల్లి కోరిక మేరకు రైలు ఎక్కి బెంగుళూరు వెళ్ళాడు. అక్కడ అంతా ఇంగ్లీషు మీడియం. తెలుగు మాట్లాడకూడదు. తాను అంతకుముందు స్కూలులో తెలుగు మీడియం చదవడం వలన మొదటి సంవత్సరం చదువు అంతంత మాత్రమయింది. ఇంగ్లీషు సరిగా రాదు. అంతేగాక బలవంతంగా ఈ చదువులోనికి త్రోసినారనే అక్కసుతో కూడా తక్కువ మార్కులు వచ్చాయి. అయినా ఎర్నెస్ట్ తెలివి తేటలు గలవాడు గనుక టీచర్స్ ప్రోత్సహించారు.

**2వ ఏట గొప్ప మార్పులు:-** బెంగుళూరు చాలా సుందరమైన పట్టణము. దీనిని "గార్డెన్ సిటీ ఆఫ్ ఇండియా" అని పిలుస్తారు. దానిలో చక్కని పార్కులు, పూల తోటలతో పచ్చగా హాయిగా ఉంటుంది. కాని చలి ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌కున్న గాలి, వేడి ఉండవు. అయినా ఎర్నెస్ట్ రెండవ సంవత్సరం బెంగుళూరులో చదువుటకు వెళ్ళాడు. ఇంగ్లీషు కొంచెము నేర్చుకొన్నాడు. చదువులో మార్కులు మెరుగైనవి. అతనిలో కొంత ఆత్మ స్థైర్యము వచ్చింది. నెమ్మదిగా కొందరు స్నేహితులు దొరికారు. బైబిలులోని సత్యాలు కొన్ని అర్థమవుతున్నాయి. పరిశుద్ధాత్మ అతనిలో కార్యం జరిగిస్తున్నాడు. మూడవ సంవత్సరం వచ్చేసరకి బైబిల్ కాలేజీలో కొన్ని బాధ్యతలు కూడా ఎర్నెస్ట్‌కు అప్పచెప్పారు. శుక్రవారం రాత్రి బైబిలు కాలేజీ చాపల్ నడిపించాలి. ఈ మీటింగులే ఎర్నెస్ట్‌లో గొప్ప మార్పు తెచ్చినవి.

**ఎర్నెస్ట్ ఆరాధన నడిపించుట:-** 1958 సెప్టెంబరు 26వ తేదీని ఎర్నెస్ట్ ఆరాధన నడిపించుచున్నాడు. 'దేవుని వాగ్దానములపై నిలబడుట' అనే పాట పాడారు. తన జూనియర్ స్టూడెంట్ చైనావాడు, పరిశుద్ధాత్మ బాప్తీస్మము గురించి మాట్లాడాడు. దానిలో అతడు బాధపడుతూ చాలా మంది పెంతెకోస్తు పాస్టర్ల పిల్లలు పరిశుద్ధాత్మ పొందకుండా ఎదురాడుతున్నారు అని వాపోయాడు.

**ఎర్నెస్ట్ పరిశుద్ధాత్మను పొందుట:-** ఎర్నెస్ట్‌నే తిట్టుతున్నట్లు అనిపించింది. తానూ పెంతెకోస్తు పాస్టరు కుమారుడే. తండ్రి సంఘములో చాలా మంది పరిశుద్ధాత్మ పొంది అన్యభాషలతో మాట్లాడుట చూచాడు. ప్రవచనాలు విన్నాడు. కాని తానెందుకు పరిశుద్ధాత్మ పొందలేదు? ఆ ప్రసంగం చివరిలో ఎర్నెస్ట్ లేచి పరిశుద్ధాత్మ కావలసిన వారిని ముందుకు ఆహ్వానించాడు. "దేవుని వాగ్దానములపై నిలిచి పరిశుద్ధాత్మ కొరకు ప్రార్థించుదాం" అని పిలిచాడు. తరువాత వేదిక దిగి, ముందుకు వచ్చి ప్రార్థిస్తున్న వారితో కలిసి మోకాళ్ళూని ప్రార్థించాడు. ఒక గంట తరువాత అతనిపై పరిశుద్ధాత్మ కుమ్మరించబడింది. ఆ శక్తి పొందుట ఒక దివ్యానుభూతి! ఎంతో ఆనందంతో ఎర్నెస్ట్ హృదయం నింపబడింది. అది చాలా విచిత్రమైన అనుభవము. కళ్ళు తెరచి చూచేసరికి చాపెల్ అంతా ఖాళీగా ఉంది. ఆ మొదటి సంవత్సరం విద్యార్థి కూడా పరిశుద్ధాత్మ శక్తి పొంది అన్యభాషలతో మాట్లాడాడు. స్నేహితుడు దైవ కృపావరం, ఎర్నెస్ట్ ఒకేసారి పరిశుద్ధాత్మ పొందారు.

"పరిశుద్ధాత్మ కుమ్మరింపబడిన తరువాత నాలో చాలా నూతనమైన మార్పు వచ్చింది. ప్రేమ, సంతోషం, సమాధానములతో నా హృదయం ఉరకలు వేస్తున్నది. నాలో ఉన్న స్వార్థము పోయి దైవాసక్తితో నిండినది. దేవుని ప్రేమను గూర్చి చెప్పుటకు సువార్త చాటించుటకు నా హృదయము మండుచున్నది.

**నశించిపోతున్న ఆత్మల పట్ల భారము పొందుట:-** నశించిపోవుచున్న ఆత్మల కొరకైన భారముతో ప్రార్థించుట మొదలుపెట్టాను. నా చుట్టు ఉన్న వారిపట్ల ప్రేమ, నా స్నేహితుల పట్ల ఇంతకు ముందులేని ఆసక్తి, చదువు పై శ్రద్ధ మొదలగు వాటిపై ఎంతో శ్రద్ధ చూపగల్గుతున్నాను. చాపెల్ సర్వీసులో ధైర్యముగా బోధించగల్గుచున్నాను. నాలో విశ్వాసము పట్టుదల ఎక్కువైనవి" అన్నాడు ఎర్నెస్ట్. ఒక రోజు కాలేజీ డీన్ "ఎర్నెస్ట్ నీలో చాలా మార్పు వచ్చింది. నీవు కకూన్ నుండి బయటకు వచ్చేసావు" అని మెచ్చుకున్నాడు. ఆ విధంగా మెచ్చుకొన్నవాడు అతనొక్కడే కాదు.

**అమెరికాకు అవకాశం:-** ఒకప్పుడు కాలేజీలో బోధించుటకు డగ్లస్ ఆలివర్ అనే అమెరికన్ మిషనరీ క్లాసు తరువాత గుంపులో నుండి ఎర్నెస్ట్‌ను ఎన్నుకొని దగ్గరకు పిలిచి "దేవునికి నీ జీవితము పట్ల ప్రత్యేకమైన ప్రణాళిక ఉంది. నీవు అమెరికా కూడా వెళ్ళాలి" అన్నాడు. ఎర్నెస్ట్ ఆయన ఇంటికి తీసికొనివెళ్ళి తన టైప్‌రైటర్ మీద ఒక అప్లికేషన్ లెటర్ న్యూయర్క్‌లోని నైయాక్ మిషనరీ కాలేజీకి వ్రాసి ఎర్నెస్ట్‌తో సంతకం పెట్టించాడు. ఆశ్చర్యపడుతూ చూస్తుండగానే పోస్టాఫీసుకు తీసుకొని వెళ్ళి ఆ లెటరు పోస్టు చేసాడు. ఒకనెల తరువాత నైయాక్ నుండి జవాబు వచ్చింది. వారు కాలేజీలో అడ్మిషన్ ఇస్తాము, ట్యూషన్ ఫీజు చెల్లించనక్కర లేదు వ్రాసారు.

అది చదివి చాలా సంతోషపడ్డాడు. కాని అమెరికా వెళ్ళాలంటే విమానయానానికి డబ్బు కావాలి. కాలేజీ వాళ్ళు ట్యూషన్‌కు స్కాలర్‌షిప్ ఇచ్చినా అక్కడ రూము, భోజనానికి డబ్బు ఎలాగని బాధపడ్డాడు. ఇది ఒక కలవలె కొన్ని రోజులకే మనస్సులోనుండి మాయమైనది.

**కన్నీటి ప్రార్థన అనుభవం:-** ఇప్పుడు ఎర్నెస్ట్ హృదయభారమంతా నశించిపోవు ఆత్మల కొరకై! ఎక్కువ సమయం ప్రభువు సన్నిధిలో ప్రార్థనలో గడిపేవాడు. ఎక్కడైనా రోగ పీడితులను చూచినప్పుడు, శ్రమలోనున్న వారికొరకు కన్నీరు కార్చి ప్రార్థించేవాడు. వారికి సహాయం చేయాలని ఆశ ఉన్నా చేయలేని పరిస్థితి! కాలేజీలో ప్రార్థన గదిలోనికి వెళ్ళి రాత్రంతా ప్రార్థించేవాడు. దేవుని చిత్తమే తన జీవితములో నెరవేర్చబడవలెనని పట్టుదలతో ప్రార్థించేవాడు.

బైబిలు కాలేజీ స్టూడెంట్స్ సాక్ష్యములిస్తూ పార్కులకు, వీధుల్లోనూ శని, ఆదివారములు ఖాళీ సమయములలో తిరిగేవారు. ఒకరోజు ఎర్నెస్ట్ తన స్నేహితునితో కాలినడకన బయలుదేరాడు. బెంగుళూరు పట్టణములో వీధులు శుభ్రముగాను, ఇండ్లు చూడముచ్చటగాను ఉన్నవి. పూలతోటలు, ఆహ్లాదము కలిగించుచున్నవి కాని చల్లని గాలి. ఎర్నెస్ట్ స్వెట్టర్ వేసికొన్నాడు. వాళ్ళిద్దరూ సరదాగా నడుస్తూ ఒక పార్కులోనికి వెళ్ళారు. చిన్నపిల్లలు కేరింతలు పెడుతూ ఆడుకొనుచుండగా తల్లిదండ్రులు ముచ్చటగా చూస్తున్నారు. యవ్వన జంటలు కబుర్లు చెప్పుకుంటూ అక్కడక్కడా కూర్చున్నారు. కొందరు చంటి పిల్లలను స్ట్రోలర్లలో త్రిప్పుతున్నారు. ప్రొద్దుగ్రుంకి చీకట్లు కమ్ముతుండగా జనం పల్చబడుతున్నారు. ఈ ఇద్దరు స్నేహితులు సరదాగా తిరుగుతూ, ఎవరికైనా యేసు ప్రభువును గూర్చి చెప్పుటకు వెదుకుచున్నారు.

ఆ సమయములో ఎవరో తన వెనుకనుండి స్వెట్టర్ పట్టి లాగారు. చూస్తే బిచ్చగత్తె! చేతుల్లో ఒక చేట. దానిలో దిగంబరి అయిన ఒక పసిబిడ్డ. చింపిరి గుడ్డలతో ఉన్న ఆమె ఏడుస్తూ 'అయ్యా, సహాయం చేయండి. నా బిడ్డకు పాలు లేవు' అన్నది. వారి దీనస్థితిని చూస్తే ఎర్నెస్ట్‌కు జాలివేసింది.




దిగంబరి అయిన పసిబిడ్డకు సహాయము చేసారా లేక జాలితోనే ముందుకు సాగారా?...
- తరువాయి భాగం వచ్చే సంచికలో...

ఈ పత్రికను ఆన్‌లైన్‌లో చదవ గోరినవారు,
మీ వాట్సాప్ నెంబర్ నుంచి
**"ఆర్.సి.ఎఫ్ పత్రిక పంపించండి"**
అని 8885183338 కు మెసేజ్ టైపు చేసి,
లేదా రికార్డ్ చేసి పెట్టినచో పంపించెదము.

SPECIAL OFFER క్రైస్తవులకు మాత్రమే...!

- Youtube Thumbnail
- Friday Posters
- Daily Words
- Songs
- Lyrics
- etc

చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారా? అయితే కేవలం **1000/-** నెలకు చెల్లించి **30 రోజులకు** సరిపడ పోస్టర్స్‌ను మా డిజైనింగ్ సాఫ్ట్‌వేర్‌లో స్టైలిష్ ఫాంట్స్ తో చేస్తున్నాము. కావున మీ పని సులువుగా మాతో చేయించుకోవాలని ఆశించేవారు

మమ్ములను సంప్రదించగలరు

**9505070800**

# JCHOME VISAKHAPATNAM and ORISSA

## వైజాగ్, ఒరిస్సా ఆశ్రమములలో పిల్లలకు

మీ కుటుంబములో అలాగే మీ స్నేహితుల, బంధువుల ఇంట్లో జరిగే **పుట్టినరోజు, పెళ్ళిరోజు, పదవీ విరమణ** వంటి ఏ శుభసందర్భములోనైనా పిల్లలకు ఆ రోజు స్నాక్స్, భోజనం లేదా మీకు నచ్చిన రీతిలో సహాయము అందించి, ప్రోత్సహించుటకు....

**స్వాగతం**

ఆర్.టి.సి.కాంప్లెక్స్ వెనుక, అర్చితాపురం దగ్గర, ఆంధ్రా - ఒరిస్సా బోర్డర్ **పాతపట్నం.**
9390975150



మీరు సహాయపడగోరితే...

నిత్యవసరములను ప్రేమతో అందించి ప్రోత్సహించుటకు ప్రేమపూర్వక

## ఆహ్వానము

- రైస్, ఆయిల్, కూరగాయలు.
- ఎగ్స్, ఫిష్, చికెన్, డాల్స్.
- స్నాక్స్, సోప్స్, సర్ఫ్
- స్కూల్ యూనిఫామ్స్
- స్కూల్ బుక్స్ & ఫీజులు.

**సుస్వాగతం**

మల్కాపురం పోలీస్ స్టేషన్ వెనుక, ఎ.కె.సి.కాలని, విశాఖ-530011.
888 518 3338
888 538 3338

అందరు ఉండి కూడా

## అనాధులా ? అయితే



అందరు ఉండి కూడా ఏ ఒక్కరి ఆదరణకు నోచుకోక లేక ఎవరూ లేక బాధతో, వేదనతో, కృంగిపోతూ, నలిగిపోతున్న వృద్ధులు మీకు తారసపడ్డారా? అయితే ఎంతమాత్రము ఆలస్యము చేయక అలాంటి వారి కొరకు ఏర్పాటు చేయబడిన **"అమ్మ వృద్ధుల ఆశ్రమము"** లో చేర్పించుటకు...

ఇప్పుడే కాల్ చేయండి... **9396235152.**

ఎప్పుడైనా అనాధులుంటే

## చేర్పించండి



నిజముగా తల్లిదండ్రులు లేని, తల్లి గాని తండ్రి గాని లేని తల్లిదండ్రులు (వికలాంగులు, పేదవారు) ఉండి కూడా పిల్లలను పోషించుకోలేక, చదివించుకోలేని వారి పిల్లలుంటే, అలాంటి పిల్లలు కొరకు స్థాపింపబడిన మన **జె.సి.హోమ్‌**లో చేర్పించుటకు వెంటనే సంప్రదించండి.

**888 518 333 8**

నీ సంపాదన అంతయు యిచ్చి బుద్ధి సంపాదించుకొనుము. దాని గొప్ప చేసినయెడల అది నిన్ను హెచ్చించును. - సామె॥ 4:7-8

టైమింగ్స్ ఉ॥ 10.45 - రా॥ 8

# బైబిల్ బుక్ షోరూమ్

## BIBLE BOOK SHOWROOM OLD GAJUWAKA

క్రైస్తవులకు అవసరమైన అన్ని రకముల వస్తువులు లభించును



లైఫ్ వే స్టడీ బైబిల్

- అన్ని రకాల భాషల బైబిల్స్
- పెద్ద అచ్చు
- తెలుగు - ఇంగ్లీష్
- డబుల్ కలర్
- కటింగ్
- కొరియా బైబిల్స్
- చిల్డ్రన్ బైబిల్స్

2023 **క్యాలెండర్స్** బుక్ చేసుకున్నవారికి ప్రతి నెలా ద్రాక్షారసం బాటిల్ ఉచితం. FREE

చిన్న సైజులో పెద్ద అచ్చు బైబిల్ అందుబాటులో

- వాల్ ఫ్రేమ్ (A3 / A4)
- వాల్ ఫ్రేమ్ (పెద్దది / 12x4)
- ద్రాక్షారసం బాటిల్
- ద్రాక్షారసం ట్రే
- ద్రాక్షారసం గ్లాసులు (స్టీల్ & ప్లాస్టిక్)
- బ్రెడ్ పాకెట్స్, బౌల్స్
- వైన్ గ్లాసెస్



క్రాస్ పోడియం

పోడియం విత్ ఆఫరింగ్ బాక్స్

- కీచైన్స్
- స్కార్ఫ్
- బుక్స్, సాంగ్స్ బుక్స్
- చరిత్ర గ్రంధాలు
- కాంగోస్, బ్యాంగోస్
- గంట గంటకు వాక్యము చెప్పే గడియారములు
- వాక్యముతో బెడ్ ల్యాంప్స్, లైటింగ్ పెన్స్,
- డప్పు / రౌండ్ / హ్యాండ్ కంజర్లు
- వాక్యము చెప్పే కాలింగ్ బెల్స్ ఇంకా మరెన్నో వెరైటీస్ కోసం **విచ్చేయండి ఈ రోజే.**

పోడియం మీకు కావలసిన మోడల్‌లో ఆర్డర్ పై చేయబడును.

**ఈ షోరూమ్ జె.సి.హోమ్ లో అనాధ పేద పిల్లల విద్య, పోషణార్థమై నడిపించబడుచున్నది.**

ఈ షోరూమ్ నందు మీరు కొనడం వలన పరోక్షంగా పిల్లలకు సహాయపడుచున్నారు. కావున ఈరోజే ఈ షోరూమ్ దర్శించుటకు మీకు స్వాగతం.

**888 528 3338**
**888 538 3338**

*Printed, Published , Edited and Owned by Sandiparthi Nageswara Rao, D.No. 8-11-25, Beside Latha Hospital, Heaven way Road, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh. Cell : 9396235152*

*Printing : RATNA OFFSET PRINTERS.*